**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**12 జనవరి, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఏజెన్సీ ప్రాంతంలో భాష వాలంటీర్లను రెన్యువల్ చేయాలి, గిరిజన విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ...**

**అయ్యా!**

రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లా కె.ఆర్.పురం ఐటిడిఎ పరిధిలో 101 మందిని, శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఎ పరిధిలో 150 మంది భాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. కాని దానికి భిన్నంగా తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న భాష వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా ఐటిడిఎ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అనేక దపాలుగా విజ్ఞప్తిలు చేసినా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఆ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గిరిజన విద్యార్థులకు స్థానిక మాతృభాషలో 1 నుండి 5వ తరగతి వరకు విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మాతృభాష వాలంటీర్లను నియమించింది. విశాఖ ఏజెన్సీలో సుమారు 708 మంది మాతృభాష విద్యావాలంటీర్లు పనిచేస్తున్నారు. కాని ఈ ఏడాది వారిని కొనసాగించకపోవడంతో తెలుగు మీడియం పాఠశాలల్లో కొత్తగా చేరిన కువి, కోదు, ఆదివాసీ, ఒరియా వంటి భాషలకు చెందిన 1 నుండి 5 తరగతుల విద్యార్థులు తెలుగు భాష అర్థం కాక విద్యను అభ్యసించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులకు సైతం కష్టతరంగా మారుతుంది. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు వారి మాతృభాషలో అనువదిస్తే తప్ప అర్థం కాని పరిస్థితి. దీనితో బాల్య వయస్సులోనే గిరిజన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం వుంది. భాష వాలంటీర్లును ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు జరిపారు. ప్రతి ఏడాది రెన్యువల్స్ చేయకపోతే ఇప్పుడు పనిచేస్తున్న వారు నిరుద్యోగులుగా మారే ప్రమాదం వుంటుంది. విద్యార్థులకు కూడా తీవ్ర నష్టం కలుగుతుంది.

కోవిడ్ –19 మహమ్మారి రావడంతో గత 2 సంవత్సరాల నుండి గిరిజన ప్రాంతాలలో విద్యావ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా క్లాసు నిర్వహించినప్పటికీ ఏజెన్సీ గ్రామాల్లో విద్యుత్, ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడంతో ఒక్క విశాఖపట్నంలోనే 139 స్కూల్స్ మూతపబడ్డాయి. ఏజెన్సీలో అక్షరాస్యత శాతం అంతంత మాత్రంగానే వుంది. ఇప్పటికే జనవరి నెల వచ్చింది. ఏప్రిల్ నాటికి విద్యా సంవత్సరం పూర్తవుతుంది. ఈ 4 నెలల్లో పిల్లలకు సంపూర్ణమైన విద్య అందించాలి. కావున యుద్ధప్రాతిపదిక మీద భాష వాలంటర్లను రెన్యువల్ చేసి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. భాష వాలంటీర్లను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసే ప్రక్రియను చేపట్టాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి